**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది.22.01.2022**

**భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇళ్ళలో దొంగతనాలకు పాల్పడే ఇద్దరు నిందితుల అరెస్ట్**

ఈ మధ్య కాలంలో విజయవాడ నగరంలోని భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు దొంగతనాల నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు పాత నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్థులు, అనుమానాస్పద వ్యక్తులు మరియు ఇతర రాష్ట్రాలకు సంబంధించిన నేరస్తులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ క్రమంలో విజయవాడ, భవానీపురం పోలీస్ స్టేసన్ పరిధిలో 5 దొంగతనాలు జరిగినట్లు వచ్చిన ఫిర్యాదులు మేరకు నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాలమేరకు ఏ.డి.సి.పి. క్రైమ్ శ్రీ కె.శ్రీనివాసరావు గారి పర్యవేక్షణలో, క్రైమ్ ఏ.సి.పి. శ్రీ సి.హెచ్.శ్రీనివాసరావు, వెస్ట్ ఏ.సి.పి. శ్రీ హనుమంతరావు గార్ల ఆధ్వర్యంలో సి.సి.ఎస్. ఇనస్పెక్టర్ శ్రీ చలపతిరావు, భవానీపురం ఇనస్పెక్టర్ శ్రీ మురళీ కృష్ణ మరియు వారి సిబ్బందితో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నేరం జరిగిన ప్రదేశంలో నేరం జరిగిన తీరును, క్లూస్ టీమ్ ద్వారా సేకరించిన ఆధారాలు, నేరస్థలము మరియు వివిధ ప్రదేశాలలో ఉన్నటువంటి సి.సి. కెమెరా ఫుటేజ్ ఆధారంగా అన్ని కోణాలలో దర్యాప్తును కొనసాగించి నిందితుల గురించి గాలించుచుండగా సి.సి.ఎస్. పోలీస్ వారికి, భవానీపురం పోలీస్ వారికి రాబడిన సమాచారం మేరకు ది.22.01.2022వ తేదీన ఉదయం 9.00 గంటలకు గొల్లపూడి, వై జంక్షన్ వద్ద గతంలో దొంగిలించబడిన ఫల్సర్ బైక్ నెం.ఎపి39బిసి1534పై ఇద్దరు వ్యక్తులు ఇబ్రహీంపట్నం నుండి విజయవాడ వైపుకు వచుచుండగా అనుమానంతో వారిని పట్టుకుని అరెస్ట్ చేసి విచారించగా వారి వివరాలు ఈ క్రింది విధంగా చెప్పినారు. వారి వద్ద నుండి దొంగతనాలు జరిగిన కేసులలో చోరీ సొత్తు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

<u>నిందితుల వివరాలు:</u>

1) **భరత్ చౌహాన్, తండ్రి సురేష్ చౌహాన్, వయస్సు(28), బారద్ గ్రామం, దార్ జిల్లా, మధ్యప్రదేశ్ రాష్ట్రం.**
2) **పిన్నింటి రమేష్ బాబు అలియాస్ నందన్, తండ్రి స్వామీనందన్, వయస్సు(54), మాధవ నగర్, ఆదిత్య డిగ్రీ కాలేజీ రోడ్డు, డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసు ఎదురుగా, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా**

<u>నేరం జరిగిన విధానం:</u>

విచారణలో... పై నిందితులలో ఒకరు అయిన భరత్ చౌహాన్ మధ్యప్రదేశ్ రాష్ట్రం, ధార్ జిల్లా, బారాద్ గ్రామంకి చెందినవాడు మరొకరు రమష్ తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ, మాధవనగర్‌కు చెందినవాడు. ఇద్దరూ గతంలో మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ సిటీ సెంట్రల్ జైల్లో వీరిద్దరికి పరిచయం ఏర్పడినది. ఆ పరిచయంలో భాగంగా జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత కలుసుకొని దొంగతనాలు చేద్దామని నిర్ణయించు కొన్నారు. దానిలో భాగంగా 2020వ సం॥లో మరియు 2021వ సం॥లో వీరిద్దరు మరియు మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మరో నిందితుడు సురేష్ ముగ్గురు కలసి కాకినాడలో 8 నేరాలు చేసినారు. ఆ తర్వాత గత సంవత్సరం 2021వ సం॥ డిసెంబర్ నెల నుండి ఈ సంవత్సరం 2022వ సం॥ జనవరి వరకు భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలో హెచ్.బి. కాలనీ, పోలీస్ కాలనీ, బాజీ బాబా ఆశ్రమం రోడ్‌లలో ఐదు నేరాలకు పాల్పడినారు. వీరు నేరాలు చేయడానికి వచ్చినప్పుడు లాడ్జీలను తీసుకొని అక్కడ ఉంటారు. నేరాలు చేయడానికి ముందుగా నిందితులు పగటి సమయంలో తాళాలు వేసిన ఇళ్ళను గమనించి సదరు ఇంటి చుట్టుపక్కల ప్రాంతాలను రెక్కీ నిర్వహించుకొని రాత్రి సమయంలో సదరు ఇంటికి వెళ్ళి ఒకరు ఇంటి బయట కాపలా ఉండి మరో ఇద్దరు వారితో తెచ్చుకున్న బలమైన ఇనుప రాడ్‌తో ఇంటి డోర్లను మరియు తాళాలు పగలగొట్టి ఇంటిలోపలికి ప్రవేశించి ఇంటిలో ఉన్న బీరువాలను ఇనుప రాడ్డుతో పగలగొట్టి ఆ బీరువాలో ఉన్న బంగారపు వస్తువులు, వెండి వస్తువులు, నగదు, ఇతర విలువైన వస్తువులను దొంగిలించి మోటారు సైకిల్‌పై అక్కడ నుండి వెళ్ళిపోతారు.

*(మిగతాది తరువాత పేజీలో....)*

**<u>నేరం చేధించిన విధానం:</u>**

నేరం జరిగిన ప్రదేశంలో నేరం జరిగిన తీరును, క్లూస్ టీమ్ ద్వారా సేకరించిన ఆధారాలు, నేరస్థలము మరియు వివిధ ప్రదేశాలలో ఉన్నటువంటి సి.సి. కెమెరా ఫుటేజ్ ఆధారంగా అన్ని కోణాలలో దర్యాప్తును కొనసాగించి, సి.సి.ఎస్. పోలీస్ వారికి రాబడిన సమాచారం మేరకు నేరాలు జరిగిన ప్రాంతంలో ముద్దాయిలు దొంగిలించిన ఎపి39బిసి1534 బజాజ్ పల్సర్ బైక్ బండి పై ఇబ్రహీంపట్నం నుండి విజయవాడ వైపు వస్తుండగా గొల్లపూడి, వై జంక్షన్ వద్ద పై ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి దొంగతనానికి పాల్పడిన చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కేసులో మరో నిందితుడు అయిన మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సురేష్ అనే నిందితుడిని పట్టుకోవలసి ఉన్నది సతరు నిందితుడిని పట్టుకొనుటకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరిగింది. భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనాల కేసులలో సేకరించబడిన ఫింగర్ ప్రింట్స్ భరత్ చౌహాన్ యొక్క ఫింగర్ ప్రింట్స్‌తో సరిపోవడం వలన శాస్త్రియంగా ముద్దాయి భరత్ చౌహాన్ అని నిరూపించడం జరిగింది.

**<u>స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తు:</u>**

1) 65 గ్రాముల బంగరపు వస్తువులు
2) 5.480 గ్రాముల వెండి వస్తువులు
3) రూ.29,500/-లు నగదు
4) ఎపి39బిసి1534 నెంబరు గల బజాజ్ పల్సర్ బైక్

పై కేసులు దర్యప్తులో భాగంగా నిందితులను గుర్తించి అరెస్టు చేయడంలో చురుగ్గా వ్యవహరించి విధి నిర్వహణలో ప్రతిభ చూపిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారు అభినందించడం జరిగింది.

--x--